# 6

# దేవునిచే ఆదరింపబడినవారం

## 2 కొరింథీయులకు 1:3-11; 7:5-16

“అయినను దేవుడు ... తీతు రాకవలన మమ్మును ఆదరించెను” (7:6).

బైబిలంతటిలోని అంశాలన్నింటిలో గొప్ప అంశమేమంటే, మన జీవితంలోని బాధల భారాలన్నింటినుండి యేసు మనలను విడుదల చేస్తాడు అన్నదే. “వారి ప్రాణములకు విశ్రాంతి దొరకును” (పోల్చు మత్తయి 11:28-30); అంటూ క్రైస్తవులకివ్వబడిన సందేశంతో క్రొత్త నిబంధన ప్రతిధ్వనిస్తుంది. ఎవరూ అనుసరించలేనివాటిని కోరే లీగలిస్ట్‌లు ఎవరూ మోయలేని (పోల్చు మత్తయి 23:4) “భారమైన బరువులు కట్టుదురు.” ఇతరులు మోయరాని భారంతో బానిసత్వంలో కృంగిపోతుంటే క్రైస్తవుడైతే ఈ చాల హీనమైన స్వభావాలన్నిటినుండి విమోచింపబడినాడు. ఈ భారం ఎత్తివేయ బడిందనడమే క్రైస్తవ లోకానికి ఒక శుభవార్తగా ఉంటుంది.

దీనికి తర్వాత కథ క్రైస్తవునికి తరుచుగా ఆశ్చర్యం కలిగించేదిగా ఉంది. చురుకుదలగల శిష్యత్వం ఎంతో భారంతో కూడుకొనియుంటుంది. సంఘ జీవితంలోని అనేక భారాల గురించి చర్చించడం జరిగేప్పుడు, నేనున్నాను, విన్నాను అనేది ఎప్పట్నుంచో నాకు జ్ఞాపకంవుంది. ఒక సమస్య తర్వాత మరో సమస్య తలెత్తుతుంటుంది. చివరకు, ఆ సందర్భాలన్ని ఎంతో నిరుత్సాహానికి, నిరుత్సాహ పరిస్థితులకు దారితీస్తుంటాయి. రానురాను ఈ భారాలు ఎలావుంటా యంటే వ్యక్తులు చేసే ఒప్పందాలు వాళ్ళు నిలబెట్టుకోకుండవుండడానికే నన్నట్లుంటాయి. ఆసక్తివంతులైన క్రైస్తవులతో సైతం నేను మాట్లాడాను కాని వారెప్పుడూ మోయరాని భారం మేం మోస్తున్నామంటూ నిరూత్సాహాన్ని వెళ్ళగక్కారు.

గ్రీకు దేశస్తులు అట్లాస్ అనేవాడు ఈ విశ్వాన్నంతటిని తనపై మోస్తున్నట్లుగా చిత్రీకరించినట్లు, మనంకూడ మోయలేని మోపెడంత సంఘ భారాన్ని మోయలేక కృంగిపోతున్నామన్నట్లు ఇంతంతచేసి మాట్లాడుతుంటాం. సంఘ భారాన్నంతా మోస్తున్నాము అని మనం అనుకున్నా వాస్తవానికి మన మొక్కరమే కాదు సుమా! వాస్తవంగా సంఘ జీవితమనేది ఎంతో భారంతో కూడుకొనియుంటుంది. ఇక విరామ విశ్రాంతులు లేనేలేవు అన్నంతగా నిరుత్సాహ పరిస్థితులు తలెత్తుతాయి. అన్ని దిక్కులనుండి హెచ్చరిక చేస్తూ సమస్యలు వచ్చిపడతాయి. సహజంగా వచ్చే భేదాభిప్రాయాలే దానికి కారణమైయుండవచ్చు. స్నేహితులు వ్యక్తిగత సమస్యలే పరిష్కారించడానికి మనం ప్రయత్నించినట్లుగా ఉన్నట్టుంటుంది. సమస్యలను చూస్తూ చూస్తూ విడిసిపెట్టి పోలేం గనుక ఈ అనుభవాలన్ని, మనం పూర్తిగా అలసిపోయేటట్లు చేస్తాయి. ఈ విధంగా, సంఘ జీవితంలోని భారాలు యింతింతై మోపెడంత అవుతాయి. ఎందుకంటె, ఈ సమస్యలకు యిక అంతం లేదు, యిక మనకు పదవీ విరమణ

(రిటైర్‌మెంటు) లేదని మనం చూస్తాం కాబట్టి. క్రైస్తవ జీవితమంటే ఈ భారాలన్నింటినుండి విడుదల పొందగల్గిందే అని కోరుకుంటారు కాబట్టి అది యింకా వారిని భ్రమలోనికి ఈడ్చుకెళుతుంది.

2 కొరింథీ ప్రకారం, నిజమైన శిష్యుడు సేవలో నిరుత్సాహాలవల్ల ఏలాంటి మభ్యంలోకి వెళ్ళడం జరగదని తెలుసుకోగలం. ఎందుచేతనంటే ఈ భారాలన్ని సహజంగా "చేయవలసిన ఉద్యోగ ధర్మం" అంటూ ఆ శిష్యుడు భావిస్తాడు కాబట్టి. పౌలు "క్రీస్తువానిగా" (10:7), లేదా "ఒక క్రైస్తవునిగా" తనకున్న భారాన్ని ఒక సవాలుగా తీసుకున్నాడు. అతని ఆత్మకు "శాంతిలేదు" (2:13); సమస్యలతో కూడుకొనియున్న సంఘం ద్వారా అతనికి రాత్రుల్లో నిద్రలేదు. ఎదురాడే ప్రజలవల్ల తానెంతో వ్యథచెందాడు (2:1–4). దానికి తోడు, ఎప్పుడూ అనారోగ్యం వెంటాడ్డం (12:7), అలసట, మరియు హింసలు కూడా అతన్ని వెంబడిస్తునేవున్నాయి. ఒక సందర్భంలో తన అనుభవాన్ని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శిస్తున్నాడు, "అదేదనగా మేము బ్రదుకుదుమను నమ్మకములేక యుండునట్లుగా, మా శక్తికి మించిన అత్యధిక భారమువలన కృంగిపోతిమి" (1:8). అంటే ఒక భరించరాని బరువు అతన్ని త్రొక్కివేసినంతగా. పౌలు సేవా భారాన్ని మాత్రమే అతనికి కొనివచ్చింది తప్ప మరేమిలేదు. ఇక ఈ సమస్యలకు అంతం లేదు అన్నట్లుగానే కనబడుతుంది.

2 కొరింథీ పత్రిక ప్రారంభంలోనే ఈ అంశంతో నిండుకొనియున్నది (1:3–11). ఆచారపరంగా పౌలు వందన సమర్పణలో ప్రారంభిస్తూ ఈ పత్రికలోని ప్రధానాంశాల గురించి ప్రస్తావిస్తున్నాడు (పోల్చు రోమీయులకు 1:8–17; 1 కొరింథీయులకు 1:4). "కృతజ్ఞతలు" తెలియజేస్తున్న భాగంలో 2 కొరింథీ పత్రికలో పౌలు బాధల గురించే ఒక అంశంగా ప్రారంభించి చివరకు అదే కొనసాగించాడు (1:4, 6, 8; 2:4; 4:17; 6:4; 7:4; 8:2, 13). క్రైస్తవుల శ్రమలు అనేదాన్ని గురించిన విషయం కూడ ఒకటి రెండు వచనాల్లో ప్రస్తావించబడింది (1:5, 6). దానికితోడుగా, "మరణమగుదుమను నిశ్చయము" అంటూ తన మీదకు ఎగసిపడు శిక్షను గూర్చిన నిర్ధారణను వ్యక్తం చేస్తున్నాడు (1:9). ఈ విషయం గూర్చిన వివరాలేమి మనకు పౌలు వివరించడం లేదు గాని, ఒక క్రీస్తు సేవకునిగా ఎన్ని భారాలుంటాయో అనే విషయాన్ని మనకు గుర్తుచేస్తున్నాడు. క్రైస్తవుని జీవితం ఎన్ని భారాలతో నిండి యుంటుంది అన్న అంశంతో ఈ పత్రికను ప్రక్షాళనం చేస్తున్నాడు.

క్రీస్తు పరిచర్య అంత "భయంకరమైందా, అంత కష్టతరమైనదా"? 1:5లో పౌలు తన పాఠకులు అర్థం చేసుకోవాలన్న ఉద్దేశంతో "క్రీస్తు శ్రమల్లో మనం సమృద్ధిగా పాల్గొన్నట్లయితే" అంటూ క్రైస్తవ జీవితానికి అదొక మౌలిక వాస్తవాన్ని ఒక సలహాగా అందిస్తున్నారు: క్రీస్తు ఒక్కడే "తన సిలువను మోయలేదు." మరొక తర్జుమా NEB యీ విధంగా ఈ వచనాన్ని వివరిస్తూ: "క్రీస్తు యొక్క శిక్షా శ్రమల పాత్ర పొంగిపోతుండగా, మనం కూడ ఆయనతో శ్రమనొందుచున్నాము. ..." "క్రీస్తు శ్రమపడుట" అనేది కేవలం ఆయన సిలువ వేయబడటంతో ముగియలేదు. అది ఆయన ప్రజల జీవితాలదాకా వచ్చింది. వారు గనుక ఆయనను అనుసరించాలి అనుకొంటే వారు "సిలువనెత్తుకొని" ఆయనను వెంబడించాలని (మార్కు 8:34) ఒక సారి యేసు తన శిష్యులతో కూడ అన్నాడు. అనేక సందర్భాల్లో, పౌలు కొంత వివరంగా యీ విషయం గూర్చి మాట్లాడుతూ, "మా సహవాసము" (లేదా "పాల్గోవడము") అనగా క్రీస్తు శ్రమల్లో అంటున్నాడు (ఫిలిప్పీయులకు 3:10). అతను గలతీయులకు వ్రాస్తూ,

“నేను యేసు యొక్క ముద్రలు నా శరీరమందు ధరించియున్నాను” (గలతీయులకు 6:17). కొలస్సయులకు వ్రాస్తూ, “క్రీస్తు పడిన పాట్లలో కొదువైన వాటియందు నావంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను” (కొలస్సయులకు 1:24). క్రీస్తు సేవ ఎంతో భారముతో కూడుకొనియున్నది, అందువల్లే శ్రమలు సంఘంలో కొనసాగుచున్నాయి. మనం యితరుల శ్రమల్లో పాలుపొందుచున్నామంటే క్రీస్తు ప్రారంభించిన శ్రమల్లో పాల్గొంటున్నామని అర్థం.

ఎవరైతే సంఘంలోని శ్రమలద్వారా తల్లడిల్లి పోతున్నట్లయితే వారొక అమూల్యమైన సత్యాన్ని గుర్తెరిగిన వారవుతారు. అదేమంటే, పౌలు క్రీస్తుకొరకు ఎలాంటి భయంకర బాధలనైనా సిద్ధపాటులో ఎదుర్కొన్నాడనునది. కాబట్టి ఆయన ఆనందమయ క్రైస్తవ జీవితానికి ఈ శ్రమలు ఏదో దురదృష్టవశాత్తుగా వచ్చిన ఆటంకపర్చేవికాదు. “సంఘములన్నింటిని గూర్చిన చింత” (11:28) క్రైస్తవ జీవితానికెంతో అవసరమైనవి, అవే విపరీతమైన మోయరాని భారాలు. ఇదంతా మనం ఒక విషయం అడగడానికి ఆస్కారమవుతుంది, మరి క్రైస్తవ జీవితానికి మరి శుభవార్త ఎక్కడుంది? అని.

## సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు (1:3)

క్రైస్తవ జీవితంలోని శ్రమలు, భారాలను గురించి పౌలు ప్రస్తావించడం ఎంతో ప్రాముఖ్యమైన వాస్తవం. దీన్ని పౌలు 1:3–11 భాగంలో కృతజ్ఞతా భావంతోనే గుర్తుచేసుకుంటున్నాడు. అదికూడ క్రైస్తవ్యం అంటే భారాలతో బాధలతో కూడుకొనివుంది అని చెప్పడానికి కాదు. ఈ విధంగా గుర్తుచేసుకోవడం కాదు సుమా! ఎందుచేతనంటే పౌలు స్తుతులు చెల్లిస్తున్న మాటలతో ఈ పత్రిక ప్రారంభిస్తున్నాడు కాబట్టి: “కనికరము చూపు తండ్రి సమస్తమైన ఆదరణ అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక” అంటూ ప్రారంభిస్తున్నాడు. దేవుని శక్తి మీద ఆయన కరుణ పైనే ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. “దేవుడు స్తుతించబడునుగాక,” అంటూ రెండు ఉదాహరణ లలో పత్రికల ప్రారంభంలా వాడబడటం క్రొత్త నిబంధనలో చూస్తాం (ఎఫెసీయులకు 1:3; 1 పేతురు 1:3), ఇది దేవుని పట్ల కృతజ్ఞతా భావంతో యూదులు ఆచారపరంగా వాడే పదం (పోల్చు 11:31; లూకా 1:68; రోమీయులకు 1:25; 9:5). యోబు భక్తుడుసైతం, “... ప్రభువు నామము స్తుతించబడునుగాక” అంటున్నాడు (యోబు 1:21), పౌలు తన భారాల ఖాతాన్ని స్తుతి కృతజ్ఞతల మాటలతోనే ప్రారంభిస్తున్నాడు.

పౌలు యొక్క విశ్వాసం తెచ్చిన ఈ భారాలన్ని భరించడానికి సామర్థ్యాన్ని ఎలా సంపాదించాడా అని మనం అనుకుంటే, అతడు దేవుని ఎలా దృష్టించాడో అన్న దాన్ని బట్టే మనకు జవాబు దొరుకుతుంది, “సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు” (1:3). “ఆదరణ” అనే మాట పౌలు పత్రికలన్నింటికంటె 2 కొరింథీయుల పత్రికలోనే ఎక్కువ సార్లు కనిపిస్తుంది. 1:3–8 భాగంలోనే, దాదాపు పదిసార్లు కనిపిస్తుంది. క్రీస్తు కోసం సేవలో తాను అనుభవించిన శ్రమలను గురించి ప్రస్తావిస్తూ దైవ ఆదరణ అంటూ తరుచుగా ఈ ఒక్క పత్రికలోనే పౌలు ప్రస్తావించడమనేది ఏదో యాదృచ్ఛికంగా జరిగిన విషయంకానేకాదు. దేవుడు “మన బాధలన్నిటిలోనుండి ఆదరించువాడు” కాబట్టి పౌలు ఈ శ్రమలన్నింటికి ఓర్చుకున్నాడు (1:4). అతని భారాలన్ని అతను ఒంటరిగానే భరించలేదు.

సునాతన బైబిల్ ప్రధానాంశమేమంటే "దేవుడు మన శ్రమలన్నింటిలో మనలను ఆదరిస్తాడు" అని. విశ్వాసం బాధలు లేకుండ చేస్తుంది అని మాత్రం బైబిలు ప్రబోధించడంలేదు. పౌలు క్రైస్తవుడైనప్పుడు ప్రభువు అననీయతో "ఇతడు నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవించవలెనో నేను ఇతనికి చూపుదును" అంటూ చెప్పాడు (అపొస్తులుల కార్యములు 9:16). పాత నిబంధన చూసినట్లయితే, దేవుని ప్రజలు అనేక సార్లు విడిచిపెట్టబడినట్లు ఒంటరితనం అనుభవించారు. అసలు దేవుడు గైరుహాజరయ్యాడా లేదా దాక్కొనివున్నాడా అని భయపడ్డారు. గతంలో ఒకసారి ఇశ్రాయేల్ ఓటమి ఎదుర్కొంది, దాని పట్టణాలు శిధిలాలుగా మిగిలిపోయాయి "దానినాదరించువాడు ఒకడూ లేకపోయెను ..." (విలాపవాక్యములు 1:2, 9). ఆమె ఏమంటుందంటే, "వీటినిబట్టి నేను ఏడ్చుచున్నాను నాకంటి నీరు ఒలుకుచున్నది. నా ప్రాణము తెప్పరిల్లజేసి నన్ను ఓదార్చవలసినవారు నాకు దూరస్థులైరి. శత్రువులు ప్రబలియున్నారు; ..." (విలాపవాక్యములు 1:16).

కష్ట సమయంలో దేవుడే ఆదరణ యివ్వగలడు. కీర్తనకారుడు యిలా అంటున్నాడు, "నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును" (కీర్తనలు 23:4). లేఖన భాగాల్లో ఎంతో శృంగావంతంగా చెప్పబడిన వాక్య భాగంవుంది. దాంట్లో దేవుడు విడిచిపెట్టబడిన తన ప్రజలతో యిలా మాట్లాడుచున్నాడు, "మీ దేవుడు సెలవిచ్చిన మాట ఏదనగా, - నా జనులను ఓదార్పుడి ఓదార్చుడి యెరూషలేముతో ప్రేమగా మాటలాడుడి ఆమె యుద్ధకాలము సమాప్తియయ్యెను, ఆమె దోష రుణము తీర్చబడెను యెహోవా చేతివలన ఆమె తన సమస్త పాపముల నిమిత్తము రెండింతలు పొందెనను సమాచారము ఆమెకు ప్రకటించుడి" (యెషయా 40:1, 2).

నిరుత్సాహంలో విడిచిపెట్టబడిన ప్రజల గురించి యెషయా సర్వేక్షణ చేస్తూ త్వరలో ఒక మంచి రోజు వారికి రావాలని "దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకు" ఆ రోజు రావాలని కోరుకున్నాడు (యెషయా 61:2). "ఆదరించు దేవుడు" అంటూ దేవుని లక్షణాన్ని గూర్చి వివరిస్తున్నప్పుడు, పౌలు దేవుని ప్రజల చరిత్రను ఒక్కసారి పునరాలోకనం చేస్తున్నాడు. నొప్పి బాధలను దేవుడు ఎత్తి వేయలేదుగాని, ఆదరణకర్తగా దేవుడుంటున్నాడు.

రానురాను "ఆదరణ" అనే మాట దాని విలువను కోల్పోతున్నటుంది. ఎందుకనగా, పౌలు వివరిస్తున్న "మన శ్రమలన్నిటిలోనుండి మనలను ఆదరించు దేవుడు" అనే మాటల లోని ప్రభావితమైన ఆత్మీయ భావాన్ని గుర్తెరగలేక పోతున్నారు. దుఃఖంలో మునిగిన వారిని ఆదరించడానికే ఆదరణ మాటలు కావాలి అని మనం సహజంగా వూహిస్తాం. ఈ ఆదరణ అనే మాటనే యింకో విధంగా వాడుతుంటాము, "మంచి ఆదాయము" మరియు "సుఖవంతమైన గృహం" (సుఖనివాసం). కాని బైబిల్లో, "ఆదరణ" అనే మాట దయగల మాటలకంటె లేక పరిపూర్ణమైన ప్రశాంతికారికంటె అధికమైనది. దేవుని ఆదరణ, బలపరచుటకు, రక్షించుటకు ఆయన శక్తియై ఉంది.

ఇదే విధమైన భావంతో కష్టాల కడలిలో ఉన్న ప్రజలతో యెషయా ప్రవక్త చెప్పిన మాటలు ప్రతిధ్వనిస్తున్నాయి, "ప్రయాసపడి గాలివానచేత కొట్టబడి ఆదరణలేక యున్నదానా" (యెషయా 54:11) అంటూ ఇంకా యిలా అంటున్నాడు, "... వారిని స్వస్థపరచుదును వారిని నడిపింతును ..." (యెషయా 57:18). కాబట్టి దేవుని ఆదరణ, రక్షణను, స్వస్థతను ప్రసాదించడానికైయున్నది.

## వివరణాత్మకమైన ఒక జ్ఞాపకం (1:8-11)

తన కష్టాల్లో దేవుడు తన్ను ఆదుకొన్న అనుభవం పౌలు మనసులో చెరగని ముద్రవేసింది. అది అతడు ఆసియాలోయిబ్బందుల్లో ఉన్నప్పుడు (1:8). ఆ సమయంలో, "బహు భారంతో కృంగిపోయాడు," "ఇక బ్రతుకుమీద ఆశలొదులుకోవాల్సినంతగా ఉండింది." ఇక్కడకు మనకు కళ్ళకు కట్టినట్టుగా, మోపెడు భరువుతో సామాగ్రి నింపబడియున్న ఒక ఓడను సూచిస్తుంది. అతని సందిగ్ధావస్థనుండి బయటపడే అవకాశమును అంచనావేయలేని స్థితిని అతడు గుర్తించినట్టు అతని "నిరుత్సాహం" సూచిస్తుంది. తనమీద తను ఆదారపడినప్పటికి దీనికి పరిష్కారం దొరకలేదు. అతని శక్తి సామర్థ్యాలకు మించిన రీతిగా అతని సేవాభారాలు నిండిపోయాయి, సేవలో అతనికి శరీరికమైన మానసికమైన ఆందోళనలున్నాయి: అనారోగ్యం, బాధ, సంఘాలను గూర్చిన చింత (పోల్చు 5:4; 11:28). ఈ భారాన్ని మోయడానికి యిక ప్రత్యామ్నాయాలేమి లేవు. అవి అతన్ని తప్పక కృంగదీస్తున్నాయి.

ఈ అనుభవాలన్నీ "దేవుడు మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు" (1:4) అని దేవుని గూర్చి వివరించేలా పౌలుకు సహాయక సూచనలనిచ్చాయి. గతంలో పౌలు బలపరచు దేవుని సన్నిధిని సరిగా అంచనా వేసుకోలేక పోయినాడు. ఇక రానురాను నిరుత్సాహ పరిస్థితులు ఎదురైనప్పుడు తనపైకంటే దేవుని పునరుత్థాన శక్తిపై ఆధారపడడం నేర్చుకున్నాడు (1:9). దేవుని ఆదరణ ఏదో నాలుగు మాటలు చెప్పడానికే పరిమితమైనది కాదు. ఆ ఆదరణ ఎలాంటిదంటే అతన్ని భయంకరమైన శ్రమల సుడిగుండాలుండి విడి పించి అతని పరిచర్య యథావిధంగా కొనసాగించడానికి శక్తిని ప్రసాదించిన గొప్ప ఆదరణ అది. ఆ క్షణంనుండి, "ఇక ముందుకును మమ్మును తప్పించును" అని (1:10) పౌలు నేర్చుకొన్నాడు.

దేవుని పనికోసం మనలను మనం అనేక యిబ్బందులకు అప్పగించుకోవడమే అసలైన క్రైస్తవ్యం. మనమీద మనం ఆధారపడలేమని పౌలు పదేపదే గుర్తుచేస్తున్నాడు. మనం "అమితమైన ఇబ్బందులలో" ఉన్నామని నమ్మినప్పుడు మన చెంతకు వచ్చి ఆదరించువానిని గూర్చి మన విశ్వాసం చెబుతుంది. "... నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను" (12:10) అని తరువాత పౌలు చెప్పుతున్నాడు.

పౌలుకున్న విశ్వాసంలాంటి విశ్వాసం "అంటే మా శ్రమలన్నింటిలోనుండి ఆయన మమ్ములనాదరించును" అనే విశ్వాసం మనలో కొరవడింది కాబట్టి మన సేవా కార్యక్రమాలు విఫలమై పోతున్నాయి. కొన్ని కొన్ని సందర్భాల్లో, మన సేవా పరిచర్యలను మనకున్న వనరులతో మనకున్న అసమర్థతతో కొనసాగిస్తూ దేవుని ఆదరించు శక్తికి తావేలేదు అన్నట్లుగా యున్నాము. అసలైన పరిచర్య ఒక ప్రక్క భారాల బరువుతోను మరోప్రక్క దేవుని ఆదరణ పైనను ఆధారపడివుంటుంది. ఈ రెండు మనకు కొరవడితే మన పరిచర్య నిష్ఫలమైనదిగా ఉంటుంది.

## ఆదరణను ఇతరులతో పంచుకొనుట (1:4-7)

దేవుని ఆదరణ అనేక రీతులుగా వస్తుంది. నిరాశాపూర్వకమైన సమయాల్లోనుండి పౌలు విడుదలను పొందుటద్వారా అతనికి ఆదరణ లభించింది. దేవుని ఆదరణ సన్నిధికి తానే ఒక ప్రతినిధిగా ఉన్నానని పౌలు 2 కొరింథీయులకు (1:3-7) ప్రారంభంలోనే అంటున్నాడు.

ఇతరులను ఆదరించడానికే దేవుడు నన్నాదరించాడు అని అంటాడు పౌలు: "ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్న వారినైనను ఆదరించుటకు శక్తిగలవారమగునట్లు" (1:4) తానొక్కడే విషమ పరిస్థితిలో లేడని అతడు ఎరిగియున్నాడు; అతడు – శరీరకంగా, ఆత్మీయంగా మానసికంగా శ్రమలు పొందినట్టే యితరులు కూడ అలాంటి "శ్రమలలోనే పాలుపొంపులు కలిగియున్నారు" అని పౌలుకు బాగా తెలుసు (1:6). పౌలు దేవునినుండి పొందిన శక్తిలో ఎవరు పాలుపొంపులు పొందుదురో వారు కూడ ఎంతో లాభమును పొందుతారు. ఆదరణను ముందుగానే పొందినవాడు ఆదరించుటకు ఉన్నయెడల బాధలో ఉన్నవారు ఎంతో సుళువుగా సహిస్తుంటారు.

ఇటీవల తనకు సంభవించిన శ్రమల్లో దేవుని ఉద్దేశంవుందని పౌలుకు బాగా తెలుసు. తాను పొందిన ఆదరణతో యితరులను కూడ ఆదుకోవలసివుంది (1:4). 1:5లో చూస్తే "విస్తరించుచున్న" (NIV) క్రీస్తు శ్రమలు ఆయన అపరిమితమైన ఆదరణను గురించి పౌలు ఎంతో అద్భుతంగా వర్ణిస్తున్నాడు. సంఘమనేది ఒక సమాజం "ఏ వ్యక్తికూడ ఒక ద్వీపం" లాంటివాడో కాదు అని "విస్తరించడం" అనే ప్రతిమ వివరిస్తుంది. మన భారాలు ఒకరినుండి మరొకరికి, విస్తరిస్తూ ఉంటాయి. ఇదేవిధంగా "ఒకరికొకరు పంచుకోవడం" (1:7), మరియు ఆదరణ విస్తరించడం జరుగుతుంది. మనభారాలతో మనమొక్కరమే గనుక నిల్చుంటే తప్పకా నశించి పోతాం, తొక్కివేయబడతాం. సంఘంలో ఉన్న యితరుల గత అనుభవాలవలన మనలో నిరీక్షగలవారమై వారిచేత మనం బలపరచబడుతాం.

మన మనసులనిండా ఆందోళనలు, చీకుచింతలు నింపుకొన్న అనుభవాలతో మనం జీవిస్తుంటే మన సేవ పరిచర్యలు విఫలమవుతాయి. దేవుని ఆదరణ యితరులనుండి మనకు సంప్రాప్తిసుంది. పౌలుకు అతని బలహీనతల్లో దేవుని శక్తి లభించినట్లు మనకూ లభిస్తే యిక ఆ వార్తను వెంటనే యితరులతో పంచుకోవాలి. ఒకవేళ మనమే "కృంగిపోయిన" స్థితిలోవుంటే, దేవునినుండి ఆదరణ పొందిన వ్యక్తుల సహాయం వెంటనే మనకు కావాలి. ఒకని భారము సమాజం మొత్తానికి ఎంతో మేలు కరంగావుంటుంది. అందుకే పౌలు అంటున్నాడు, "మేము శ్రమపొందినను మీ ఆదరణకొరకును రక్షణకొరకును పొందుము" అని (1:6).

## మరొక వ్యక్తిగత అనుభవము (7:5-16)

పౌలు ఆదరణకు మూలం మాత్రమే కాక; కొన్నిసార్లు యితర క్రైస్తవుడు మాత్రమే అనుగ్రహించగల ఆదరణ పౌలుకు కావలసియుంది. ఒక సారి పౌలుకు, "వెలుపటి పోరాటములు లోపల భయములు ఎటుబోయినను శ్రమలు" ఉన్నాయి (7:5). సమస్యలతో కూడుకొనియున్న సంఘం పౌలునెంతో యిబ్బందులకు గురిచేసింది. నిద్రలేని రాత్రులతో మానసిక ఒత్తిడులతో సతమతమయ్యాడు: "సహోదరుడైన తీతు నాకు కనబడనందున నా మనస్సులో నెమ్మది లేక" (2:13). సమస్యలతో కూడిన సంఘం పౌలుకెంతో అలసట కలిగించింది. ఆ సంఘపు అస్థిరత, ఎదురాడు స్వభావం ఒకవేళ తన పరిచర్య నిరర్థకమవుతుందేమోనన్న భయం పౌలుకు కలిగించింది.

సంఘ సమస్యలు కొత్తవేమి కావు. పౌలుకున్న వ్యక్తిగత సమస్యలకు తోడు కొరింథీ సంఘపు తిరుగుబాటు స్వభావం అతనికి పట్టరానంత దుఃఖాన్ని కలిగించింది (2:5). కొరింథీనుండి నిత్యం తలెత్తుతున్న సమస్యలు అతన్ని నిరాశకు గురిచేశాయి. అయినప్పటికి

పౌలు నిరీక్షణ విడిచిపెట్టలేదు, ఒకవేళ తీతు గనుక కొరింథీయులనుండి మంచివార్త తీసుకొని వస్తాడేమో అని ఎంతో నిరీక్షణతో కనిపెట్టికొనియున్నాడు.

తీతునుండి వచ్చిన వార్త అతనికి పట్టరానంత సంతోషాన్ని కలిగించింది. కొరింథీయులు మారుమనస్సుతో కూడిన దుఃఖాన్ని కనబరచారు (7:9). వారి దుఃఖం ద్వారా వారు వారికున్న విశ్వాసాన్ని మాత్రం వదిలిపెట్టి వ్యతిరేక భావంతో చలించి పోలేదు కాని "దైవచిత్తానుసారమైన దుఃఖం" (7:10) కలిగి ఉన్నారు. క్రైస్తవుల మారుమనస్సును గురించి పౌలు తరచుగా మాట్లాడ్డం లేదు, మన అపజయాలు మారుమనస్సు కలిగించు దైవ చిత్తానుసారమైన దుఃఖమునకు మనలను నడిపించుననే పౌలు యొక్క నమ్మకాన్ని తరుచుగా ఈ వాక్యం జ్ఞప్తికి తెస్తుంది.

తీతు రాక పౌలుకు ఒక నూతనమైన ఆదరణకు ఆస్కారమైంది: "అయినను దీనులను ఆదరించు దేవుడు తీతు రాకవలన మమ్మును ఆదరించెను" (7:6). ఈ సందర్భం దేవుని ప్రజలు ఒకరియెడల ఒకరు ఆదరణను ఏవిధంగా ఆదరించుకొంటారు అనేదానికి ఇది ఒక ఉదాహరణగా ఉంది. కొరింథీయులు తమ హృదయములను మార్చుకొన్నందున తీతును ఆదరించగల్గినారు, అందుచేత పౌలుకూడ ఆదరణ పొందియున్నాడు. ఈ భాగం ఎంతో ఆదరణ, సంతోషంతో మార్మోగిపోతుంది. పెద్దపెద్ద భారాలకంటె కూడ యింకా ఎక్కువ క్రైస్తవ జీవితానికున్నది. "ఇప్పుడు నేను సంతోషించుచున్నాను" అంటున్నాడు పౌలు, "మీరు దుఃఖపడి మారుమనస్సుపొందితిరి" (7:9). ఇక్కడ తీతును దృష్టిలోవుంచుకొని మాట్లాడుచున్నాడు, "తీతు యొక్క ఆత్మ మీ అందరివలన విశ్రాంతిపొందినది" (7:13).

"ప్రతి విషయములో మీవలన నాకు ధైర్యము కలుగుచున్నది గనుక సంతోషించుచున్నాను" (7:16) అనే మాటలతో ఈ భాగాన్ని ముగించుచున్నాడు. సమస్యలకు ఆస్కారమైన అనేక సంఘాల ద్వారా అనేక ఆందోళనలో సమస్యలు ఒక దానివెంట తలెత్తుంటాయి. చివరకు నిరీక్షణ కూడ కోల్పోయే పరిస్థితి కలుగుతుంది. కాని నిత్యత్వం విలువలను బట్టి చూస్తే సంఘాల్లో యింకా ఏదో దాగివుంది. ప్రేమానుబంధాలు సంతోషానందాలను, శక్తిని ప్రసాదిస్తాయి. ఈ అనుబంధాలు ఎంత బలమైనవంటే మన బాధలను మర్చిపోయేటంతగా సహాయపడతాయి. కొరింథీయుల "అత్యభిలాషను," "అంగలార్పును," "అత్యాసక్తిని" పౌలుకు తీతు వినిపించాడు (7:7). వారి గత సమస్యల్ని మర్చిపోవుట మాత్రమెగాక వారితోటివారి సహవాసం ద్వారా క్రైస్తవ సమర్పణ వారెంత నేర్చుకోగలిగినారో గమనించదగును. వాస్తవానికి, కొరింథీ సంఘంతో తీతుకు బహు కొద్ది పరిచయమేవుంది కాని వారి సహవాస అనుబంధాలవల్ల చలించి పోయాడు. పౌలు యిలా అంటున్నాడు, "మీరు భయముతోను వణకుతోను తన్ను చేర్చుకొంటిరని అతడు మీయందరి విధేయతను జ్ఞాపకము చేసుకొనుచుండగా, అతని అంతఃకరణము మరియెక్కువగా మీ యెడల ఉన్నది" (7:15).

## ముగింపు

ఎంతో చురుకైన క్రైస్తవులుగా పిలువబడిన సేవలోవున్నవారిని గూర్చిన నా అనుభవం యిలా ఎంతో సమర్పణాయుతమైన సేవ క్రీస్తుకు వారు చేస్తున్నప్పటికి అనేకసార్లు వారు ఎదురు దెబ్బతింటున్నారు. వారిపైకొచ్చే విమర్శలు వారినెంతో కృంగదీసేవరకు వెళుతున్నాయి. నాతోవున్న యితర క్రైస్తవులతో నా విధానాలను వారు అంగీకరించలేకపోవడంవల్లనో

తర్వాత వారితో పనిచేయడం వల్ల నేను ఎంతో నిరుత్సాహాన్ని ఎదుర్కొన్నాను. కాని మన సహ క్రైస్తవులు ద్వారా నిత్యము మనకు ధైర్యం లభిస్తుంది. మనమెవరిని ప్రోత్సహించాలని ప్రయత్నించామో వారినుండే మనకు ప్రోత్సాహం లబించింది! పౌలు గనుక తిమోతి రాకవల్ల ఎలా ఆదరింపబడడానికి ఎదురు చూచాడో అలాగే మనయెడల కూడ శుభవార్తను తేడానికి దేవుడు కొందరిని వాడుకుంటాడు.

దేవుడు మన బాధను ఉపశమనం చేయడానికి ఏదో ఒక ప్రశాంతికారిని పంపకపోవచ్చుగాని ఆయన ఆదరణను అనేక రీతులుగా పంపించగలడు. కొందరు మన మంచి స్నేహితుల ద్వారా, శుభవార్త ద్వారా తర్వాత మనం నిరుత్సాహానికి లోనుకాకుండ మనకు ఆ సమయంలో కావలసిన శక్తిని ప్రసాదించడం ద్వారా మనలను కాపాడుతాడు.